# మరింత అభివృద్ధి చేస్తా.. దీవించండి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- నార్కట్‌పల్లి, కట్టంగూర్ మండలాల్లో ఎన్నికల ప్రచారం



కట్టంగూర్ : పామనుగుండ్ల ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి, అక్టోబర్ 31: సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని వచ్చే ఎన్నికల్లో తనను దీవించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని పోతినేనిపల్లె, ఎం.యెడవల్లి గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధిలో ఆదర్శంగా ఉంచానని తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకం అందిందని అందుకోసం కారు గుర్తుకే ఓటు వేయాలన్నారు. అబద్ధపు ప్రచారంతో కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఊర్లలోకి తిరుగుతున్నారని వారికి పాలన అందిస్తే తెలంగాణ రాష్ట్రం అంధకారంలోకి వెళ్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మొద్దు

కట్టంగూర్ : మోసపూరిత వాగ్దానాలతో వస్తున్న కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయ మాటలు ప్రజలు నమ్మొద్దని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సూచించారు. మండలంలోని పామనుగుండ్ల, ఎరసానిగూడెం గ్రామాల్లో మంగళవారం ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ నేత కల్లబొల్లి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని, ప్రజా సంక్షేమమం కోసం పని చేసే బీఆర్ఎస్‌ను ఎన్నికల్లో గెలిపించుకోవాలన్నారు. ఆంధ్రా పాలకుల పాలనలో దగాపడ్డ తెలంగాణను సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్లలోనే బాగు చేశారన్నారు. ప్రజలను వంచించిన ప్రభుత్వాలు కావాలా ప్రజల గౌరవంగా బతికేలా పని చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలో ప్రజలు తెల్చుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు.

### గ్రామాల్లో మంగళహారతులతో స్వాగతం

అంతకు ముందు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు మహిళలు మంగళహారతులు స్వాగతం పలికి తిలకం దిద్దారు. కార్యక్రమంలో నార్కట్‌పల్లి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, జడ్పీటీసీ తరాల బలరాములు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, సర్పంచులు వడ్డె సైదిరెడ్డి, సిరిగిరెడ్డి వినోదాశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీలు పాలడుగు హరికృష్ణ, ఎడ్ల పురుషోత్తంరెడ్డి, ఉప సర్పంచ్ చెరుకు నర్సింహ, ఆకటి వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు గుండాల శ్రీను, రామచంద్రు, నాయకులు శ్రీరామోజు సత్యనారాయణ చారి పాల్గొన్నారు.

### పలు కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

నకిరేకల్ : మండలం వల్లభాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్, ఇతర పార్టీల నుంచి 50 కుటుంబాలు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్‌గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి వారు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మొద్దు అని, మ్యానిఫెస్టోలో లేని హామీలను కూడా అమలుచేసిన వ్యక్తి సీఎం కేసీఆర్ అన్నారు. పార్టీలో చేరిన వారిలో కొరివి వెంకటేశం, అంబటి లింగస్వామి, అంబటి నాగయ్య, పర్వతం జానయ్య, గంగదేవి నాగబాబు, వెంకన్న, తిరుపారి రాజు, అంబటి ముత్యాలు, మట్టిపల్లి నాగరాజు, మల్లెబోయిన గోపాల్, వనం శామంతి, వనం సైదులు, వనం మదార్, వనం శంకర్, మల్లెబోయిన యాదయ్య, వనం లింగస్వామి, తిరుపారి సైదులు, తిరుపారి శివయ్య, క్రాంతికుమార్, సంతోష్,రవికుమార్, మహేశ్, సునీల్ ఉన్నారు.



నార్కట్‌పల్లి :ఎన్ఎస్‌యూఐ నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

### నార్కట్‌పల్లిలో 100 మంది ఎన్ఎస్‌యూఐ నాయకులు

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన ఎన్ఎస్‌యూఐ నాయకులు 100 మంది ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో నాగరాజు, సాయి, సాయికుమార్, అశోక్, ప్రవీణ్, మహేశ్ నాని, సతీశ్, రాకేశ్, వేణు, మహేశ్, వెంకట్, అఖిల్, మని, జాకి, అంజి, శివ, సందీప్, శివ, ఉదయ్, సూర్య, దుర్గ, మనోజ్, సాయిలు ఉన్నారు.

## చిరుమర్తి గెలుపుతోనే అభివృద్ధి పరుగులు

నకిరేకల్, అక్టోబర్ 31 : నకిరేకల్ అభివృద్ధి కొనసాగాలంటే ఎమ్మెల్యేగా చిరుమర్తిని మరోసారి గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ కోరారు. చిరుమర్తిని గెలిపించాలని మంగళవారం ఆయన ఇంటింటికీ ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నకిరేకల్ పట్టణంలో సువిశాల అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు నిర్మించారన్నారు. పట్టణ ప్రగతికి మెరుగులు దిద్దుతున్నారని, చిరుమర్తిని గెలిపిస్తే పరుగులు పెట్టిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి, దళితబంధు కోఆర్డినేటర్ దైద పరమేశం, కౌన్సిలర్లు మట్టిపల్లి వీరు, పల్లె విజయ్, చౌగోని సైదులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులయ్యే బీఆర్ఎస్‌లో చేరిక



కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జడ్పీటీసీ బలరాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఏడుకొండలు

కట్టంగూర్, అక్టోబర్ 31: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని జడ్పీటీసీ తరాల బలరాములు అన్నారు. మండలంలోని పందనపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు మంగళవారం జడ్పీటీసీ తరాల బలరాములు, బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు సమక్షంలో మంగళవారం కట్టంగూర్‌లో బీఆర్ఎస్ చేరారు. ఈ సందర్భంగా వారు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దేవరకొండ నరేశ్, మాజీ సర్పంచ్ ముప్పిడి యాదయ్య, ఉప సర్పంచ్ గంట ప్రవీణ్, మాజీ ఉప సర్పంచ్ గద్దపాటి సుధాకర్, గద్దపాటి నర్సింహ, అక్కెనపల్లి అయ్యప్ప, రమేశ్, సతీశ్, కత్తుల కిరణ్ పాల్గొన్నారు.



శాలిగౌరారం: అడ్లూర్‌లో వెంకట్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

## బీఆర్ఎస్ నేతకు ఎమ్మెల్యే కిశోర్ పరామర్శ

శాలిగౌరారం, అక్టోబర్ 31: మండలంలోని అడ్లూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు కట్టా వెంకట్‌రెడ్డి తల్లి వెంకటనర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, రాష్ట్ర అయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా శంకర్ మంగళవారం వెంకటనర్సమ్మ మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వెంకటనర్సమ్మ మృతికి సంతాపం తెలిపారు. వెంకట్‌రెడ్డిని పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, గుండా శ్రీనివాస్, చాడ హతీశ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు సేవలు చిరస్మరణీయం

- ఎంజీయూ వీసీ గోపాల్‌రెడ్డి



వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంజీయూ వీసీ, ఓయు ప్రొఫెసర్స్, అధికారులు

రామగిరి, అక్టోబర్ 31: నిరంతరం విద్యార్థుల శ్రేయస్సుకై తపించిన మహనీయుడు ప్రొఫెసర్ హెచ్.వెంకటేశ్వర్లు(హెచ్‌వీ) సేవలు చిరస్మరణీయమని ఎంజీయూ వైస్ చాన్స్‌లర్ సీహెచ్.గోపాల్‌రెడ్డి, ఓయూ విశ్రాంత ప్రొఫెసర్ పురుషోత్తం రావు కొనియాడారు. నల్లగొండలోని పానగల్‌లోని ఓయూ పీజీ సెంటర్‌లో 1994– 2008 వరకు వివిధ హోదాల్లో పనిచేసిన దివంగత హెచ్.వెంకటేశ్వర్లు సంతాప సభ మంగళవారం నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ప్రొఫెసర్ హెచ్‌వీతో ఓయూలో తాను పని చేశానన్నారు. ఆయన మంచి వక్తగా, ప్రొఫెసర్‌గా నిరంతరం విద్యార్థులు, వర్సిటీ అభివృద్ధికి .పనిచేశారని గుర్తుచేశారు. విశ్రాంత ప్రొఫెసర్ పురుషోత్తంరావు మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా కొనసాగుతూనే అనారోగ్యంతో మృతి చెందడం బాధకరమన్నారు. ఎంజీయూ డిపార్టుమెంట్ ఆఫ్ కామర్స్ హెచ్‌ఓడీ ఆకుల రవి మాట్లాడుతూ ప్రతి ఏడాది హెచ్‌వీ సార్ జయంతి రోజు కార్యక్రమాలు విద్యార్థులకు నిర్వహిస్తామని తెలిపారు. ఎంజీయూ పాలక మండలి సభ్యుడు బోయినపల్లి కృష్ణారెడ్డి, హెచ్‌వీ మిత్రులు చార్టెడ్ అకౌంటెంట్ శివకుమార్, న్యాయవాది రవీందర్, నల్లగొండకు చెందిన ఎస్‌పీఆర్ పాఠశాల వ్యవహర్త నన్నూరి రాంరెడ్డి మాట్లాడారు. సంతాప సభలో ఎంజీయూ ఓఎస్‌డీ అల్వాల రవి, అధ్యాపకులు మారం వెంకటరమణరెడ్డి, దోమల రమేశ్, డాక్టర్ ప్రేమ్‌సాగర్, పాలమూరు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ అనురాధ, వివిధ కళాశాలల విశ్రాంత అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రభాకర్‌రెడ్డిపై దాడి హేయం

- బీఆర్ఎస్ శాలిగౌరారం మండలాధ్యక్షుడు వెంకన్నగౌడ్



శాలిగౌరారంలో మాట్లాడుతున్న వెంకన్నగౌడ్

శాలిగౌరరాం, అక్టోబర్ 31: ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకుడు దాడి చేయడం పిరికిచర్య అని, దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెం కన్నగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీని ఎదొర్కొలేకనే కాంగ్రెస్ అడ్డదారులు తొక్కుతుందని ఎద్దేవా చేశారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్‌రెడ్డి, గుండా శ్రీనివాస్, మామిడి సర్వయ్య, గుజిలాల్ శేఖర్‌బాబు, గంట శంకర్, దాసరి వెంకన్న, పాక యాదయ్య, బట్ట వీరబాబు, చిర్రబోయిన శ్రీనివాస్, రాజు, కమలాకర్ పాల్గొన్నారు.

### 'ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి దుర్మార్గం'

చండూరు/ మర్రిగూడ, అక్టోబర్ 31 : దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై కత్తితో దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ప్రముఖ న్యాయవాది మునగాల నారాయణ రావు అన్నారు. చండూరు, మర్రిగూడ మండలకేంద్రాల్లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో దాడులకు తావు లేదని కత్తితో దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దుబ్బాక నియోజకవర్గంలో ఆయనకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నిందని దుయ్యబట్టారు.మునుగోడు ఉప ఎన్నికలో రాంరెడ్డిపల్లి ఎంపీటీసీ స్థానానికి ప్రభాకర్ రెడ్డి ఇన్‌చార్జిగా వ్యవహరించారని గుర్తు చేశారు. చండూరు సమావేశంలో బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, నాయకులు గుండా లింగారెడ్డి, కట్ట శివరామకృష్ణ పాల్గొన్నారు.